శాంతి, సామరస్యం కోసమే బైక్ ర్యాలీ

నిజామాబాద్ సిటీ: సమాజంలో శాంతి, సామరస్యం కోసమే బుల్లెట్ బైక్ ర్యాలీని ఏర్పాటు చేసినట్లు నిజామాబాద్ రోటరీ క్లబ్ ప్రతినిధులు పేర్కొన్నారు. నగరంలో ఆదివారం ఉదయం క్లబ్ ఆధ్వర్యంలో బుల్లెట్ బైక్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని ఏసీపీ కిరణ్‌కుమార్, గౌరవ అతిథిలు బాస్కెట్ బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా సభ్యుడు రాజేందర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, యాక్టివేషన్ రాష్ట్ర మేనేజర్ సలీం, సియట్ రీజినల్ మేనేజర్ ఆలోక్, వనిల్ ఆటోమేటిక్ లిమిటెడ్ ఇన్‌చార్జి క్రాంతిలు జెండా ఊపి ప్రారంభించారు. 70కి పైగా బుల్లెట్ రైడర్లు ర్యాలీలో పాల్గొన్నారు. ముఖ్య ఆకర్షణగా ఇండియన్ ఫాస్టెస్ట్ బైక్ రైడర్ ఓల్డ్ మోటార్ సైకిల్ డ్రాగ్ రేసింగ్‌లో మూడో స్థానం పొందిన సోను సందీప్ సింగ్ సోకి పాల్గొన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు రైడర్లకు టీ షర్టులను, అల్పాహారాన్ని అందించారు. క్లబ్ సర్వీస్ డైరెక్టర్ జితేంద్ర మలాని, రాజుకుమార్ సుబేదార్, దర్శన్ సింగ్ సోకి, గురుప్రీత్ సింగ్, ఆకుల అశోక్, శ్యామ్ అగర్వాల్, వెద్ ప్రకాష్ మిట్టల్, కట్కం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


నగరంలో బుల్లెట్ బైక్ ర్యాలీని ప్రారంభిస్తున్న ఏసీపీ కిరణ్‌కుమార్

అధ్వానంగా గౌరారం పాఠశాల


కూలిన పాఠశాల ప్రహరీ


ఊడిపోయిన తరగతి గది కిటికీ

- శిథిలావస్థలో మూత్రశాలలు
- బడి ఆవరణలో పెరిగిన పిచ్చిమొక్కలు
- ఇబ్బందుల్లో విద్యార్థులు

ఇందల్వాయి: మండలంలోని గౌరారం ప్రాథమికోన్నత పాఠశాల అధికారులు, ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యం కారణంగా అధ్వానంగా మారింది. పాఠశాలలో సరైన సౌకర్యాలు లేకపోవడంతో విద్యార్థులు పక్కనే ఉన్న ఎల్లారెడ్డిపల్లె గ్రామ పాఠశాలకు వెళుతున్నారు.

సమస్యలు ఇవి..
ఈ పాఠశాల అటవీ ప్రాంతానికి దగ్గరగా ఉంది. 35మంది విద్యార్థులు, ముగ్గురు ఉపాధ్యాయులు ఉన్నారు. బడి చుట్టూ ప్రహరీ పూర్తిగా లేకపోవడంతో విష పురుగులు, అటవీ జంతువులు పాఠశాలలోకి వచ్చే అవకాశం ఉంది. అలాగే మూత్రశాలలు శిథిలావస్థలకు చేరుకున్నారు. పాఠశాల ఆవరణలో పిచ్చిమొక్కలు పెరగడంతోపాటు, వర్షాలు కురిస్తే నీరు నిలుస్తోంది. అలాగే తరగతి గది కిటికీలు ఊడిపోయాయి. దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

తగ్గిపోతున్న విద్యార్థుల సంఖ్య..
పాఠశాలలో గతంలో 70మందికి పైగా ఉన్న విద్యార్థుల సంఖ్య క్రమంగా తగ్గుతూవస్తుంది. గౌరారం, లింగాపూర్ గ్రామాలకు చెందిన విద్యార్థులు పాఠశాలని వదిలి పక్కనే ఉన్న నల్లవెల్లి, ఎల్లారెడ్డిపల్లె గ్రామాల్లోకి వెళ్లడంతో ఇప్పుడు 35మంది విద్యార్థులు మాత్రమే ఉన్నారు. ఈ సంఖ్య పూర్తిగా తగ్గి పాఠశాల మూతపడే అవకాశం ఉందని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి పాఠశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.


పాఠశాల ఆవరణలో పెరిగిన పిచ్చి మొక్కలు


నిలిచిన వర్షపు నీరు

సంక్షేమ పథకాలను అర్హులకే అందించాలి

సిరికొండ: రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను అధికార పార్టీ వారికి అందించడం సరికాదని, అర్హులకే అందించాలని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మధు కోరారు. మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం నిత్యావసర సరుకుల ధరలను నియంత్రించకుండా, మతాల పేరిట విద్వేష రాజకీయాలను సృష్టిస్తున్నారని దుయ్యబట్టారు. నాయకులు ఆకుల పాపయ్య, భూమయ్య, దాసు, శ్రీధర్, సూర్యశివాజీ, బాలయ్య, ఖాజామోహినోద్దీన్, కారల్‌మార్క్స్, భూమేష్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మధు

కోరుట్లకు తరలిన పద్మశాలీలు


సిరికొండ నుంచి కోరుట్లకు తరలివెళ్లిన నాయకులు..


ధర్పల్లి మండలంలో..

సిరికొండ/ధర్పల్లి/ఇందల్వాయి: ఖలీల్‌వాడి:మోపాల్(నిజామాబాద్‌రూరల్): జగిత్యాల్ జిల్లా కోరుట్లలో ఆదివారం నిర్వహించిన పద్మశాలీల రాజకీయ యుద్ధభేరికి నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల నుంచి పద్మశాలీలు భారీగా తరలివెళ్లారు. ఆయా మండలాల నుంచి సంఘ నాయకుల ఆధ్వర్యంలో ప్రత్యేక వాహనాల్లో పద్మశాలీలు సభకు వెళ్లారు. జిల్లా పద్మశాలి సంఘ కార్యవర్గ సభ్యుడు శక్కరికొండ కృష్ణ, అధ్యక్షుడు అంకంన రహరి, రేగుంట విశ్వ ప్రకాష్, అంకం గిరి, యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మారుతి, ఆయా మండలాల ప్రతినిధులు తదితరులు ఉన్నారు.


ఇందల్వాయి మండలంలో..

అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

కమ్మర్‌పల్లి : కమ్మర్‌పల్లి మండలం కోనాపూర్, అమీర్‌నగర్‌లో రూ. 23 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టే పలు అభివృద్ధి పనులకు మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి ఆదివారం శంకుస్థాపన చేశారు. కోనాపూర్‌లోని పెద్దవాగుపై రూ. 3.97 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టే చెక్ డ్యామ్ నిర్మాణానికి, రాళ్లవాగుపై రూ. 4.10 కోట్లతో చేపట్టే చెక్ డ్యామ్ నిర్మాణానికి, రూ. 23.10 లక్షలతో చేపట్టే రాళ్లవాగు అలుగు ప్రత్యేక మరమ్మతు పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అదేవిధంగా రూ. 2.50 కోట్లతో చేపట్టే కోనాపూర్, ఆత్మకూర్ బీటీ రోడ్డు నిర్మాణానికి, రూ. 1.10 కోట్లతో చేపట్టే కోనాపూర్, కొత్త చెరువు తాండ బీటీ రోడ్డు నిర్మాణానికి, రూ. 3.16 కోట్లతో చేపట్టే నర్సాపూర్, భూషణ్‌రావు పేట వయా ఇనాయత్‌నగర్ బీటీ రోడ్డు నిర్మాణానికి, రూ. 6.20 కోట్లతో చేపట్టే నర్సాపూర్ భూషణ్‌రావు పేట డబుల్ బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. రూ. 4.50 కోట్లతో చేపట్టే బిల్యానాయక్ తాండ కమ్మర్‌పల్లి అప్రోచ్ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.


కోనాపూర్‌లో బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి ప్రశాంత్‌రెడ్డి

పెర్కిట్‌లో ఎమ్మెల్యే పర్యటన

పెర్కిట్(ఆర్మూర్): పెర్కిట్‌లో ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి ఆదివారం పర్యటించారు. ఈసందర్భంగా బీటీ రోడ్డు నిర్మాణ పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. నిర్మాణ పనులను నాణ్యతతో త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టరుకు సూచించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్మున్ను, కౌన్సిలర్లు శ్రీనివాస్, రాము, నాయకులు పోల సుధాకర్, జనార్ధన్‌గౌడ్ ఉన్నారు.

ఘనంగా పార్వతి శాంతి కల్యాణం



నిజామాబాద్ సిటీ: నగరంలోని న్యాల్‌కల్‌రోడ్డు లలితాదేవి ఆశ్రమ ఆలయంలో అధిక శ్రావణ ద్వాదశి సందర్భంగా ఆదివారం పూర్ణహుతి, పార్వతీ దుబ్బ రాజేశ్వరుల కల్యాణం వైభవంగా జరిగింది. దీంతో మూడురోజులుగా జరుగుతున్న కార్యక్రమాలు ముగిశాయి. ఈసందర్భంగా ఆలయ కమిటీ భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.

36మంది అభ్యర్థులకు కౌన్సెలింగ్

నిజామాబాద్‌అర్బన్: కేజీబీవీలలో ఖాళీ పోస్టుల భర్తీకి ఇటీవల అర్హత పరీక్ష నిర్వహించారు. పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు ఆదివారం జిల్లా పరిషత్‌లో డీఈవో దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో అధికారులు కౌన్సెలింగ్ నిర్వహించారు.41 మంది అభ్యర్థులకు గాను 36 మంది హాజరయ్యారు. జెడ్పీ సీఈవో గోవింద్, కేజీబీవీ అధికారిణి వనిత ఉన్నారు.

బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శిగా శంకర్



నిజామాబాద్‌నాగారం: బీసీ యువజన సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా కొయ్యాడ శంకర్ నియమితులయ్యారు. ఈమేరకు ఆదివారం హైదరాబాద్‌లో నియామకపత్రాన్ని జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆయనకు అందజేశారు. యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు కంకనాల శ్యాం , జిల్లా అధ్యక్షులు నరాల సుధాకర్, జిల్లా యువజన సంఘం అధ్యక్షులు విజయ్ పాల్గొన్నారు

పోస్టర్ల ఆవిష్కరణ

నిజామాబాద్‌అర్బన్: ఉపాధ్యాయ జాగరణ మహాధర్నాకు సంబంధించి పోస్టర్లను ఆదివారం నగరంలో తపస్ ప్రతినిధులు ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..
తపస్ ఆధ్వర్యంలో ఈనెల 19న హైదరాబాద్‌లో ఉపాధ్యాయ జాగరణ మహాధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నాయకులు బద్రీనాథ్, కృష్ణవేణి, కిషన్ రావ్, విజయ్ పాల్గొన్నారు.

బాల్కొండలో అష్టావధానం



బాల్కొండ : మండల కేంద్రంలో అమత ధార సేవా సంస్థ ఆధ్వర్యంలో పండితుడు హరాచరి సమక్షంలో నిర్వహిస్తున్న కోటి లలితా పారాయాణంలో భాగంగా ఆదివారం అష్టవధానం నిర్వహించారు. ఆయాచిత నటేశ్వర శర్మ నిర్వహించిన అష్టావధానంలో పలువురు పండితులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో చింతల శ్రీనివాస్ గప్తా, కంకణాల రాజేశ్వర్, ప్రవీణ్‌శర్మ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పనులను వెంటనే ప్రారంభించాలి



రెంజల్(బోధన్): బండల్ల రోడ్డు నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించి, పూర్తి చేయాలని గ్రామ రైతులు కోరారు. పార్టీలకు అతీతంగా 46 రోజులు రిలే నిరాహార దీక్షలు చేయడం వల్ల నిధులు మంజూరయ్యాయని పేర్కొన్నారు. దీంతోపాటు మానపురం, గంగమ్మతల్లి, శివాలయం రోడ్లకు మండల బీఆర్ఎస్ నాయకులు నిధులు మంజూరు చేయించాలని డిమాండ్ చేశారు. మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఇందిరారెడ్డి నివాసంలో స్థానిక రైతులు సమావేశమై తదుపరి కార్యాచరణపై చర్చించారు. 15 రోజుల్లో పనులు ప్రారంభించుకుంటే తిరిగి రిలే దీక్షలను పునఃప్రారంభిస్తామన్నారు. సమావేశంలో రైతులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలి

సుభాష్‌నగర్: ఆగస్టు 15న ప్రతిఒక్కరూ తమ ఇళ్లపై జాతీయ జెండాను ఎగురవేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు ధన్‌పాల్ సూర్యనారాయణ పిలుపునిచ్చారు. ఈమేరకు నగరంలోని 34వ డివిజన్‌లో ఆదివారం ఆయన ఇంటింటికీ జాతీయ జెండాలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వాతంత్ర్య ఉద్యమంలో ఎందరో మహనీయులు ప్రాణాలర్పించారని, వారి ఆశయాలకు అనుగుణంగా ప్రధాని మోదీ పాలనలో ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు. ధన్‌పాల్ లక్ష్మీబాయి విఠల్‌గుప్తా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తన నివాసం వద్ద ఉచితంగా జాతీయ జెండాలను పంపిణీ చేస్తున్నామన్నారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు నాగోళ్ల లక్ష్మీనారాయణ, నాయకులు సంజయ్ పురోహిత్, ఇల్లెందుల ప్రభాకర్, విఠల్, తదితరులు పాల్గొన్నారు.


జాతీయ జెండాలతో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ధన్‌పాల్ సూర్యనారాయణ, బీజేపీ నేతలు

ఉచిత వైద్య శిబిరం

సిరికొండ: మండల కేంద్రంలో ఆదివారం హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం, రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా వైద్యులు రోగులకు వైద్య పరీక్షలు చేసి మందులను పంపిణీ చేశారు. పలువురు రక్తదానం చేశారు. జెడ్పీటీసీ జగన్, మాన్‌సింగ్, ఎస్సై రమేష్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

సిరికొండ: మండలంలోని గడ్కోల్ గ్రామంలో ఆదివారం గ్రామస్తుడైన వైద్యుడు చంద్రశేఖర్‌రెడ్డి ఆర్మూర్ ఆశ ప్రైమ్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం, రక్తదాన శిబిరం నిర్వహించారు. రోగులకు వివిధ రకాల వ్యాధులకు సంబంధించి పరీక్షలు చేసి, మందులను పంపిణీ చేశారు. సర్పంచ్ దేవాగౌడ్, ఎంపీటీసీ గంగారం, యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు భూషణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


శిబిరంలో రక్తదానం చేస్తున్న యువకులు

ఘనంగా తీజ్ వేడుకలు


ముషీర్‌నగర్‌లో తీజ్ వేడుకల్లో పాల్గొన్న నాయకులు


మోపాల్ మండలంలో..

సిరికొండ/మోపాల్(నిజామాబాద్‌రూరల్): సిరికొండ మండలంలోని ముషీర్‌నగర్ గ్రామంలో, మోపాల్ మండలంలోని గుండ్యానాయక్ తండాలో తీజ్ పండుగను గిరిజనులు ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా గోధుమ మొలకలకు యువతులు సాంప్రదాయ బద్ధంగా పూజలు చేశారు. అనంతరం డప్పు వాయిద్యాలతో పాటలు పాడుతూ నృత్యాలు చేస్తూ, ఊరేగింపు నిర్వహించారు. గోధుమ మొలకను చెరువులో నిమజ్జనం చేశారు. జెడ్పీటీసీలు జగన్, మాన్‌సింగ్, గజన్ లాల్, భూపతినాయక్, మోజీరం, రవి, భూషణ్ రెడ్డి పాల్గొన్నారు.

పార్టీ పటిష్టతకు కృషి చేద్దాం



నందిపేట్(ఆర్మూర్): బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న పథకాలను ప్రజలకు వివరిస్తూ గ్రామస్థాయిలో పార్టీ పటిష్టతకు పాటుపడాలని అయిలాపూర్ సొసైటీ చైర్మన్ మీసాల సుదర్శన్ అన్నారు. సీహెచ్ కొండూర్‌లో ఆదివారం బూత్ కమిటీ సమావేశం నిర్వహించగా, ఆయన మట్లాడారు. నాయకులు ఉల్లి శ్రీనివాస్‌గౌడ్, సర్పంచు ప్రభాకర్ రావు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	60,900	వెండి (కిలో)	74,700
22 క్యారెట్స్	56,147	- నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	200
		లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	800

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	50	80	గాజరుగడ్డ	30	50
బెండకాయ	25	40	పచ్చిమిర్చి	50	70
బీరకాయ	35	50	దోసకాయ	20	30
దొండకాయ	30	50	ఆలుగడ్డ	17	30
బీర్నిసుకాయ	50	70	గోబిగడ్డ	15	30
కాకరకాయ	40	60	గోబిపువ్వు	25	40
వంకాయ	30	50	బీట్‌రూట్	30	50
పాలకూర	30	50	కరివేపాకు	40	60
మెంతికూర	40	60	చామగడ్డ	40	60
కొత్తిమీర	15	30	గోరుచిక్కుడు	40	60
పుదీనా	50	70	చిక్కుడుకాయ	50	70
క్యాప్సికం	50	70			

- సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	భోళాశంకర్(తెలుగు)- 10.20 1.20,4.30,7.35 , 10.40
స్క్రీన్-2	గద్దర్-2(హిందీ)-10.00,1.10,7.20 ఓఎంజీ-2(హిందీ)-4.20 10.30
స్క్రీన్-3	జైలర్(తెలుగు)- 10.00,4.20,7.30 10.40 -ఉస్తాద్(తెలుగు)-1.20

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	గదర్-2(హిందీ) -11.15 భోళాశంకర్(తెలుగు)-2.50, 6.10, 9.30
స్క్రీన్-2	జైలర్(తెలుగు)-11.45,3.10,6.35 10.00
స్క్రీన్-3	ఓఎంజీ-2(హిందీ)-12.30 బ్రో(తెలుగు)-3.50 గదర్-2(హిందీ)- 6.45 10.20
స్క్రీన్-4	రాఖీ ఔర్ రాణికి ప్రేమ్ కహాని(హిందీ)- 12.05 ఓఎంజీ-2(హిందీ)-3.40,10.15 ఉస్తాద్(తెలుగు)7.00
దేవి	బ్రో (తెలుగు)
నటరాజ్	గదర్-2(హిందీ)
లలితామహల్	భోళా శంకర్(తెలుగు)
విజయ్	జైలర్(తెలుగు)

క్లుప్తంగా

సమ్మె తాత్కాలిక విరమణ



ధర్పల్లి: గ్రామపంచాయతీ సిబ్బంది, కార్మికులు తమ సమస్యల కోసం చేస్తున్న నిరవధిక సమ్మెను తాత్కాలికంగా విరమిస్తున్నట్లుగా ఐఎఫ్‌టీయూ జిల్లా సహాయ కార్యదర్శి రమేష్ ప్రకటించారు. ఈ మేరకు ధర్పల్లిలో ఆదివారం ఆయన జీపీ కార్మికులతో సమావేశం నిర్వహించారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఇచ్చిన హామీ మేరకు సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్మికులు విలాస్, రాములు ,ఆశన్న, గంగాధర్, సుజాత, నర్సవ్వ సులోచన, సాయవ్వ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర మంత్రిని కలిసిన కార్పొరేషన్ చైర్మన్



నిజామాబాద్ నాగారం: రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావును ఆదివారం హైదరాబాద్‌లో మాజీ ఎమ్మెల్సీ, రాష్ట్ర క్రిష్టియన్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ రాజేశ్వర్‌రావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

మాదిగ ఉద్యోగుల ఆధ్వర్యంలో సన్మానం

నిజామాబాద్‌నాగారం: యూనియన్ బ్యాంకులో పదవీ విరమణ చేసిన విజయకు ఆర్అండ్‌బీ అతిథిగృహంలో ఆదివారం మాదిగ ఉద్యోగుల సమాఖ్య ఆధ్వర్యంలో సన్మానం చేశారు. ముఖ్యఅతిథిగా మేయర్ నీతూకిరణ్ హాజరయ్యారు. నాయకులు నాంపల్లి, గంగారాం, సురేష్, సుధాకర్, రాములు, రమేష్, శ్రీనివాస్, గణేష్, మారుతి పాల్గొన్నారు.

పీవీ శ్రీనివాస్‌కు ఘన నివాళి



ఖలీల్‌వాడి: సీపీఎం మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు, రాష్ట్ర విద్యార్థి యువజన రంగంలో పనిచేసిన పీవీ శ్రీనివాస్‌కు పార్టీ నాయకులు ఘన నివాళి అర్పించారు. శ్రీనివాసం శనివారం గుండెపోటుతో మృతి చెందారు. దీంతో ఆదివారం నగరంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో పార్టీ నేతలు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జిల్లా కార్యదర్శి సురేష్‌బాబు, కార్యదర్శి వర్గసభ్యులు గోవర్ధన్, సభ్యులు సుజాత, కృష్ణ, మహేష్, సాయి, భాస్కర్, హైమద్, మునీర్ పాల్గొన్నారు.

ఇంటింటికి టీడీపీ ప్రచారం



ఖలీల్‌వాడి: నగరంలోని జ్యోతినగర్‌లో ఆదివారం తెలుగుదేశం పార్టీ నాయకులు ఇంటింటికీ టీడీపీ ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా నిజామాబాద్ అర్బన్ ఇన్‌చార్జి వినోద్ కుమార్ ఇంటింటికీ తిరుగతూ తెలుగుదేశం హయాంలో చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. తెలంగాణలో కుటుంబపాలన కొనసాగుతుందని విమర్శించారు. నాయకులు కల్లేడ గంగాధర్, శంకర్, అశోక్, ఫిరోజ్, శివ, ఖలీమ్, గౌస్, మహమ్మద్ పాల్గొన్నారు.

హైమాస్ట్ లైట్లకు మరమ్మతులు



మోపాల్(నిజామాబాద్‌రూరల్): మండల కేంద్రంలోని అల్లూరి చౌరస్తాలో పని చేయని హైమాస్ట్ లైట్లకు యువసేన యూత్ సభ్యులు స్వచ్ఛందంగా ముందుకొచ్చి ఆదివారం మరమ్మతులు చేయించారు. రూ.15వేలు ఖర్చు చేసి, సెంట్రల్ లైటింగ్‌ను పునరుద్ధరించారు. ఈసందర్భంగా గ్రామస్తులు యూత్ సభ్యులను అభినందించారు. యూత్ అధ్యక్షుడు ప్రశాంత్, సభ్యులు దండు కిరణ్, రంజిత్, అరవింద్, లక్ష్మణ్, రామ్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.